


ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత పెరగడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీసుకున్న సంస్కరణలే కారణం. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, నాణ్యమైన బోధన మెరుగై, విద్యార్థుల భవిష్యత్తుపై నమ్మకం పెరిగి మంచి ఫలితాలు నమోదయ్యాయి.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


సోమవారం 04.05.2026

INK OF TRUTH


# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 12 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



# నిరుద్యోగ యువత భవితకు ఎమ్మెల్సీ ఆలపాటి భరోసా



కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాల కోసం జరుగు పోటీ పరీక్షలకు

Online Entrance Exam

REGISTER NOW

## Free Training for SKILL DEVELOPMENT

## "ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ"

[ఇంటర్, డిగ్రీ ఆపైన చదివినవారు అర్హులు]

BATCH-II

ప్రవేశ పరీక్ష కొరకు అభ్యర్థులు పైనున్న QR Code ను Scan చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

సమాచారం కొరకు:
73374 59888
95536 81118

రిజిస్ట్రేషన్లు:
**05-05-2026 నుండి**

ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష :
**10-05-2026**


శిక్షణ ప్రారంభం:
**13-05-2026**

శిక్షణా స్థలము:
HDFC బ్యాంక్ ప్రక్కన
లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు,



**ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, MLC**
Krishna & Guntur Graduates Constituency
Ex.Minister for Technical Education, A.P.

# అంతరిక్షంలో భారత 'దృష్టి'




(మొదటి పేజీ తరువాయి)

'ఆపరేషన్ సిందూర్' వంటి సమయాల్లో బాంబు దాడుల నష్టాన్ని అంచనా వేయడానికి విదేశీ శాటిలైట్లపై ఆధారపడాల్సి వచ్చేది. ఇటీవల ఇరాన్ యుద్ధం సమయంలో దాడుల ఫోటోలను ఎవరితోనూ పంచుకోవద్దని విదేశీ సంస్థలను అమెరికా ఆదేశించింది. ఇలాంటి పరిస్థితుల్లో దేశ సార్వభౌమాధికారం కాపాడుకోవాలి అంటే సొంత కళ్లు అంతరిక్షంలో ఉండాలి. ఆ లోటును ఇప్పుడు 'దృష్టి' తీరుస్తోంది.

**ప్రధాని మోదీ హర్షం :** 'మిషన్ దృష్టి' ఉపగ్రహం నింగిలోకి ప్రవేశించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో ఇది ఓ మైలురాయిగా అభివర్ణించారు. భారతదేశపు ప్రైవేటు రంగంలో తయారైన అతిపెద్ద ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం యువతలో ఉన్న ఆవిష్కరణల పట్ల మక్కువకు, దేశ నిర్మాణ కాంక్షకు నిదర్శనమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. గెలాక్సీఐ బృందానికి అభినందనలు తెలిపారు. ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ సైతం ఈ ప్రాజెక్టును ప్రశంసించారు. 'దృష్టి' ప్రయోగం విజయవంతం కావడంతో భారత్ రక్షణ కవచం మరింత పటిష్టమైందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**మరో 9 ఉపగ్రహాలకు ప్లాన్ :** ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన తర్వాత ప్రస్తుతం కమిషనింగ్ దశపై దృష్టి పెట్టామని గెలాక్సీఐ వ్యవస్థాపకుడు, సీఈఓ సుయాశ్ సింగ్ తెలిపారు. అప్టోసార్ డేటాపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. గెలాక్సీఐ సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు మరింత బ్రహ్మాండంగా ఉన్నాయి. ఇది కేవలం ఒక ప్రయోగం కాదు. రాబోయే రోజుల్లో ఇలాంటివి మరో 9 ఉపగ్రహాలను ప్రయోగించి ఒక 'కాన్స్టెలేషన్' ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం దృష్టి శాటిలైట్ 1.5 మీటర్ల అత్యుత్తమ రిజల్యూషన్‌తో చిత్రాలను అందిస్తుంది. రాబోయే ఉపగ్రహాలు 0.5 నుంచి 0.3 మీటర్ల రిజల్యూషన్‌తో రాబోతున్నాయి. ఈ అద్భుతాన్ని సృష్టించిన గెలాక్సీఐ స్టార్టప్ ప్రతిష్టాత్మక ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లో రూపుదిద్దుకోవడం విశేషం. స్వదేశీ పరిజ్ఞానంతో గ్లోబల్ పేటెంట్ కూడా సాధించింది.

**గ్లోబల్ భాగస్వామ్యం కీలకం :** ఈ విజయవంతమైన ప్రయోగం, భారత అంతరిక్ష ప్రయాణంలో ప్రపంచ భాగస్వామ్యాల పాత్ర పెరుగుతోందని కూడా స్పష్టం చేస్తోంది. స్పేస్ ఎక్స్ లాంటి అతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం వల్ల ఉపగ్రహాలను వేగంగా కక్ష్యలోకి పంపే అవకాశం ఉంటుంది. అలాగే భారత స్టార్టప్‌లు ఆధునిక టెక్నాలజీ అపభివృద్ధిపై దృష్టి పెట్టే అవకాశం లభిస్తోంది. కొత్త స్టార్టప్‌లకు ప్రేరణగా నిలుస్తోంది. గ్లోబల్ స్థాయిలో భారత టెక్నాలజీ ప్రతిష్ఠ పెరుగుతోంది.

# నిరుద్యోగ యువత భవితకు ఎమ్మెల్సీ ఆలపాటి భరోసా




(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులందరూ ఈ ఉచిత శిక్షణకు అర్హులని తెలిపారు.

**నమోదు, ప్రవేశ పరీక్ష వివరాలు:**

మే 5, 2026 నుంచి క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్ నమోదు ప్రారంభం

మే 10, 2026న ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష నిర్వహణ

ఎంపికైన వారికి శిక్షణలో ప్రవేశం

శిక్షణ ప్రారంభం

రెండో బ్యాచ్ శిక్షణ కార్యక్రమం మే 13, 2026 నుంచి గుంటూరులోని లక్ష్మీపురం మెయిన్ రోడ్‌లో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పక్కన ఉన్న ఎమ్మెల్సీ కార్యాలయ ప్రాంగణంలో ప్రారంభమవుతుంది.

ఇతర వివరాల కోసం 73374 59888 లేదా 95536 81118 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఈ సందర్భంగా విజయసాధన కోచింగ్ సెంటర్ అధినేత కిషోర్, ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబుతో కలిసి శిక్షణ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌లో స్థిరపడాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు.

# దేశ అభివృద్ధిలో బీజేపీ భాగస్వామ్యం కీలకం



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

మండల అధ్యక్షుడు చిలక వీరస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాధవ్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్రం మరియు దేశం ముందుకు సాగుతుందని తెలిపారు.

పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యత కార్యకర్తలపై ఉందని పేర్కొంటూ, సమిష్టిగా పని చేస్తేనే సంస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై విశ్వాసం పెరుగుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం.. 9 మంది సజీవ దహనం

(మొదటి పేజీ తరువాయి)

మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. వివేక్ విహార్ ప్రాంతంలో షహదారాలోని నాలుగంతస్తుల భవనంలో ఆదివారం వేకువ ఝామున 3.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది . ఘటనపై సమాచారం అందుకున్న సహాయక బృందాలు దాదాపు 15 మందిని రక్షించాయి. భవనంలోని ఎయిర్ కండీషన్ (ఎసి) పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. తొలుత రెండో అంతస్తులో మొదలైన మంటలు తర్వాత మూడు, నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే 14 అగ్నిమాపక దళాలు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. స్థానికుల సహకారంతో మంటల్లో చిక్కుకున్న 15 మందిని రక్షించారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుప్రతికి తరలించారు. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత బాధితులు తప్పించుకోవడానికి అవకాశాలు తగ్గిపోయాయి. నాలుగంతస్తుల




బిల్డింగ్ అయినప్పటికీ, ఒకటే మెట్ల మార్గం ఉంది. ఒకటే లిఫ్ట్ ఉంది. దీంతో ఈ మార్గాలు మూసుకుపోవడం వల్ల బాధితులు చిక్కుకుపోయారు. ఇక రెండో ఫ్లోర్‌లో అగ్నిప్రమాదం కారణంగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో స్మార్ట్ లాక్ ఉన్న డోర్లు మూసుకుపోయాయి. దీంతో ఆ ఫ్లోర్లోని బాధితులంతా గదుల్లోనే చిక్కుకుపోయారు.

తర్వాత అందులోని వారి మృతదేహాల్ని సహాయక బృందాలు బయటకు తీశాయి. మంటలు చెలరేగడంతో అక్కడి వారు మేడ పైకి వెళ్లేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. పైన డోర్లు మూసుకుపోయాయి. బాల్కనీ కూడా మూసి ఉంది. దీంతో బాధితులకు ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. బాధితులు ముందుగా పొగ ప్రభావానికి గురై కిందపడిపోగా, తర్వాత మంటలకు దగ్ధమయ్యారు. తొలి అంతస్తులో తలుపులు మూసుకుపోవడం వల్ల మరొకరు మరణించినట్లు తెలుస్తోంది. భద్రతా నియమాలు పాటించకపోవడం వల్లే మృతుల సంఖ్య పెరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# చేనేతలకు ఆదాయం, ఆరోగ్యం.. ఇదే కూటమి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వారి ఇంటికి వెళ్లి మంత్రి సవిత ఆదివారం పలుకరించారు. చేనేతలకు మంత్రి సవిత స్వయంగా కరెంట్ బిల్లు అందజేశారు. ఉచిత విద్యుత్ పథకం అమలు వల్ల కలిగిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు ఆయా చేనేత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా తమకు ఆర్థిక మేలు జరిగిందన్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులను మంత్రికి చూపించారు. ఇచ్చినమాటకు కట్టుబడుతూ, ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, కూటమి ప్రభుత్వానికి చేనేతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు సీఎం చంద్రబాబునాయుడు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు, మరమగ్గం మీద నేసే కుటుంబానికి నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. రాష్ట్రంలో 55,405 మగ్గం నేతన్నల కుటుంబాలకు, 8,611 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించామన్నారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నామన్నారు.

**చేనేత రంగ అభివృద్ధికి పెద్దపీట :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి



చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోందన్నారు. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోందన్నారు. ఏటా రూ.5 కోట్ల మేర థ్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోందన్నారు. ముద్ర రుణాలు అందజేస్తున్నామన్నారు. 15 శాతం సబ్సిడీ నూలును, 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామని తెలిపారు. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. నేతన్నలకు ఏడాదంతా ఉపాధి కల్పించడంతో పాటు అధిక ఆదాయంతో కూడిన ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇందుకోసం యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అనంతరం మంత్రి సవితను చేనేత కుటుంబాలు ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు.. రోహిణీ కార్తె నాటికి పరిస్థితేంటో!

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. మే నెల ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో జనం విలవిలలాడుతున్నారు. ఏప్రిల్ ఆఖరివారంలోనే పగటి ఉష్ణోగ్రతలు పలు ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల మార్కును తాకడం భయాందోళన కలిగిస్తోంది.

**రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు :** ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా గూడూరులో ఇప్పటికే ఈ సీజన్‌లోనే అత్యధికంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అటు పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 45.2 డిగ్రీలు, మార్కాపురం పరిధిలో 45 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. తెలంగాణలోనూ పరిస్థితి ఇలానే ఉంది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇటీవలే నిజామాబాద్ జిల్లాలో రికార్డుస్థాయిలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

**రోహిణి కార్తెపై ఆందోళన :** సాధారణంగా మే నెలాఖరులో వచ్చే రోహిణి కార్తె సమయంలో ఎండలు తీవ్రంగా ఉంటాయి. రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు ఉంటాయి అన్న సామెత ఉండనే ఉంది. అయితే ఈ ఏడాది మే మొదటి వారంలోనే 46 డిగ్రీలకు చేరువగా ఉష్ణోగ్రతలు ఉండటంతో.. ఇక మే 25 నుంచి ప్రారంభమయ్యే రోహిణి కార్తె సమయంలో



పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందోనని సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.

**వర్షాలు పడినా ఉక్కపోతే.. :** ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నం అయ్యేసరికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వేడి గాలుల (వడగాల్పుల) ప్రభావంతో ప్రజలు మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ప్రధాన రహదారులన్నీ జనసంచారం లేక కర్ఫ్యూను తలపిస్తున్నాయి. అకాల వర్షాలు అక్కడక్కడా కురుస్తున్నప్పటికీ, అది కేవలం గాలిలో తేమను పెంచి ఉక్కపోతకు కారణమవుతోందే తప్ప ఎండ తీవ్రతను తగ్గించడం లేదు. రాగల రెండు వారాల్లో మరిన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేలా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని కోరుతున్నారు.

# డీలర్‌గా ఉంటూ సర్పంచ్ పదవిలో కొనసాగడానికి వీల్లేదు

- **రేషన్ డీలర్‌షిప్ రద్దుపై హైకోర్టు తీర్పు**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు లేదా లాభదాయక హోదాల్లో కొనసాగుతున్న వ్యక్తులు ఒకేసారి రేషన్ షాపు డీలర్లుగా పనిచేయడం చట్టబద్ధం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో ఒకే వ్యక్తి రెండు హోదాలను కలిపి నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని తీర్పు వెలువరించింది. రెండింటిలో ఏదో ఒకదాన్ని వదులుకోవడం తప్పనిసరి అని తేల్చి చెప్పింది. కర్నూలు జిల్లా కల్లూరు మండలం కె.మార్కాపురానికి చెందిన ఆర్‌జి మద్దిలేటి కేసులో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన తరువాత కూడా ఆయన రేషన్ డీలర్‌గా కొనసాగుతుండటాన్ని గుర్తించిన అధికారులు డీలర్‌షిప్‌ను రద్దు చేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మద్దిలేటి హైకోర్టును ఆశ్రయించారు.

?నవంబర్ 26, 2024న తహసీల్దార్, పౌర సరఫరాల శాఖ అధికారులు డీలర్ షాపును తనిఖీ చేసినప్పుడు నిల్వల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. అదే సమయంలో మద్దిలేటి



ఒకేసారి గ్రామ పంచాయతీ సర్పంచుగా, రేషన్ డీలర్‌గా కొనసాగుతున్న విషయం కూడా బయటపడింది. ఈ అంశాల ఆధారంగా ఆర్‌డిఒ డిసెంబర్ 2024లో డీలర్‌షిప్‌ను రద్దు చేయగా, జాయింట్ కలెక్టర్ ఆ నిర్ణయానికి ఆమోదముద్ర వేశారు.

ఈ చర్యను రేషన్ డీలర్ సవాల్ చేసిన కేసులో రేషన్‌కార్డు దారుడు శేఖర్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. రేషన్ డీలర్ మద్దిలేటి.. ప్రజలకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయడం లేదని హైకోర్టుకు తెలియజేశారు. మద్దిలేటి తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ, సరైన విచారణ లేకుండానే అధికారులు డీలర్‌షిప్‌ను రద్దు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అదనపు న్యాయవాది అప్పసాని వినీత్ వాదిస్తూ, రేషన్ డీలర్‌షిప్ ప్రతి రెండేళ్లకు పునరుద్ధరణ చేయాల్సి ఉంటుందని, సర్పంచ్‌గా కొనసాగుతూ రేషన్ డీలర్ ఉండటం చట్ట నిబంధనలకు వ్యతిరేకమన్నారు. వాదప్రతివాదనల అనంతరం న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి వాదిస్తూ.. ఎపి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ నియమావళి ప్రకారం ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతూనే ప్రభుత్వానికి సంబంధించిన లాభదాయక డీలర్‌షిప్‌లు నిర్వహించడం నిషేధితమని తేల్చి చెప్పారు. డీలర్ మద్దిలేటి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేశారు. అధికారుల చర్యలు చట్టబద్ధమేనని తీర్పులో పేర్కొన్నారు.

# రైతుకు వెన్నుదన్నుగా ఉంటాం



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి స్వయంగా పరిశీలించారు. పంట దిగుబడి, ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. తేమ శాతం పెరుగుతోందని, ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన చెందుతున్న రైతులకు ఆయన ధైర్యాన్ని ఇచ్చారు. తేమ శాతం విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రి దుర్గేష్ స్పందిస్తూ.. "ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 25 వరకు ఉన్నా రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయాల్సిందే. ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది" అని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందని తెలుపగా ఈ విధానం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు.. రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆదాయం ఎక్కువగా వచ్చే ఉద్యానవన పంటల వైపు కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు.అధికార హోదాను పక్కన పెట్టి సామాన్యుడి బాధను వినే గుణం గల మంత్రి కందుల దుర్గేష్.. ఆపదలో ఉన్న తమ వద్దకు వచ్చి ధైర్యం చెప్పిన తీరుపై రైతాంగం కృతజ్ఞతలు తెలిపింది.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

యూడీఫ్‌కు 94కు పైగా సీట్లు వస్తాయని 'సి-ఓటర్' పోల్ తెలిపింది.

**అస్సాంలో.. :** హిమంత్ బిశ్వ శర్మ సారథ్యంలోని బీజేపీ ముడోసారి అధికారంలోకి రావడం తథ్యమని అన్ని ఎగ్జిట్ పోల్స్ ఢంకా బజాయించాయి. ఎన్డీయే 88-100 సీట్లతో క్లీన్ స్వీప్ సాధిస్తుందని 'యాక్సిస్ మై ఇండియా' అంచనా వేసింది. ఎన్డీయే కూటమికి 85-90 సీట్లు వస్తాయని 'మ్యాట్రిజ్ పోల్' సర్వే తేల్చింది.

**తమిళనాడులో... :** ఎంకే స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే నాలుగోసారి అధికారంలోకి రానుందని దాదాపు అన్ని పోల్ సర్వేలు చెప్పాయి. అయితే విజయ్ టీవీకే పార్టీకి అనూహ్య ఫలితాలు రాబోతున్నాయని కూడా అంచనా వేశాయి. టీవీకే 98-120 సీట్లు గెలుచుకుంటుందని, డీఎంకే కూటమి 92-120 సీట్లు, అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే 22-32 సీట్లు సాధిస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' అంచనా వేసింది.

**పాండిచ్చేరిలో.. :** కేంద్ర పాలిత ప్రాంతం పాండిచ్చేరిలో ఎన్డీయే తిరిగి అధికారం నిలబెట్టుకుంటుందని పోల్‌స్టర్స్ అంచనా వేశారు. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో 15-19 సీట్లను ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని 'పీపుల్స్ పల్స్' అంచనా వేసింది.

## మహానాడుకు స్థలాలు పరిశీలించాం

(మొదటి పేజీ తరువాయి)

మహానాడుని నెల్లూరుకి మార్చామని చెప్పారు. నెల్లూరులో తొలిసారి మహానాడు జరగబోతోందన్నారు. ప్రాంతీయ పార్టీగా పుట్టిన టీడీపీ.. నేడు జాతీయ పార్టీగా ఎదిగిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# ప్రశాంతంగా నీట్ యూజీ పరీక్ష


(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకు న్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా 552 పట్టణాల్లో, విదేశాల్లోని 14 పట్టణాల్లో కలిపి 5,432 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించింది. ఆ తరువాత ఎవరినీ అనుమతించలేదు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులతో హడావుడి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. 28 పట్టణాల్లో 180 పరీక్ష కేంద్రాలను ఎన్‌టిఎ ఏర్పాటు చేసింది. ఎన్‌టిఆర్ జిల్లాలో ఏర్పాటు చేసిన 32 పరీక్ష కేంద్రాల్లో 11,496 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 11,345 మంది పరీక్షకు హాజరయ్యారు. గుంటూరు జిల్లాలో 8,417 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 8,299 మంది, శ్రీకాకుళం జిల్లాలో 1,951 మంది దరఖాస్తుదారులకు 1904 మంది, విశాఖపట్నంలో 8,112 మందికి 7,987 మంది, కర్నూలులో 4,928 మందికి 4,807 మంది హాజరయ్యారు. బయాలజీ, కెమిస్ట్రీ కంటే ఫిజిక్స్ విభాగం కఠినంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. ఫిజిక్స్ ప్రశ్నలు కఠినంగా ఉండటం వల్ల ఎక్కువ సమయం దానికే వెచ్చించాల్సి వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నీట్ ఆన్సర్ 'కీ-ని ఎన్‌టిఎ 15 రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది.

# ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకం : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడానికి, రాజకీయ పార్టీలు తమ బాధ్యతలను నిర్వహించేందుకు,జర్నలిస్టులు ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండింటినీ నిష్పక్షపాతంగా జవాబుదారీగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన ఎక్స్ లో ఈ విధంగా పేర్కొన్నారు. "ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా తోటి జర్నలిస్టులకు శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమైనది. ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండూ తమ మార్గం నుండి వైదొలగకుండా ఉండేందుకు, పూర్తి నిష్పక్షపాతంగా ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండింటినీ ప్రశ్నించడం పత్రికల బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ఎటువంటి భయం, ఒత్తిడి లేకుండా వాస్తవాలను మాట్లాడే స్వేచ్ఛను కలిగి ఉండాలని పునరుద్ఘాటించారు. స్వేచ్ఛాయుత పత్రిక ప్రజాస్వామ్యానికి గొంతుక అని, కానీ దేశంలో మీడియాపై తీవ్రమై దాడి జరుగుతోందని కాంగ్రెస్ పేర్కొంది. వాస్తవాలను తెలియజేసే, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి కృషి చేసే పాత్రికేయులకు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొంది.

'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ-2026-లో భారత్ 157వ స్థానానికి పడిపోయిన సంగతి తెలిసిందే. గతేడాది 151గా వున్న భారత్ ర్యాంక్ ఇప్పుడు ఏకంగా ఆరు స్థానాలు దిగజారడం ఆందోళనకరం.



ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత పెరగడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీసుకున్న సంస్కరణలే కారణం. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, నాణ్యమైన బోధన మెరుగై, విద్యార్థుల భవిష్యత్తుపై నమ్మకం పెరిగి మంచి ఫలితాలు నమోదయ్యాయి.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



సోమవారం 04.05.2026


INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 12 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# అంతరిక్షంలో భారత 'దృష్టి'



**భారత్ అతి పెద్ద ఉపగ్రహం 'మిషన్ దృష్టి' విజయవంతం**

**మేఘాలున్నా పాక్, చైనాపై నిఘా!**

**బెంగళూరు స్టార్టప్ గెలాక్సీఐ స్పేస్ 'మిషన్ దృష్టి' శాటిలైట్ విజయవంతం**

**స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రయోగం**

**దేశంలోనే ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌గా రికార్డు**

**ఇది భారత యువత ఆవిష్కరణల పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనమన్న ప్రధాని మోదీ**

**ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ టెక్నాలజీ కలిగిన శాటిలైట్‌గా గుర్తింపు**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'గెలాక్సీఐ స్పేస్' అభివృద్ధి చేసిన 'మిషన్ దృష్టి' శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించారు. స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలో ఇది ఒక కీలక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

సుమారు 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి', ఇప్పటివరకు ఒక భారతీయ ప్రైవేట్ సంస్థ నిర్మించిన అతిపెద్ద ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఆప్టోసార్' టెక్నాలజీ కలిగిన శాటిలైట్ కావడం విశేషం. ఈ విజయంతో గెలాక్సీఐ స్పేస్, అంతరిక్ష సాంకేతికతలో సరికొత్త హద్దులను చెరిపేస్తున్న స్టార్టప్‌ల సరసన నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. గెలాక్సీఐ వ్యవస్థాపకులు, యావత్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో స్పందిస్తూ, "మన అంతరిక్ష ప్రయాణంలో గెలాక్సీఐ వారి మిషన్ దృష్టి ఒక ప్రధాన విజయాన్ని సూచిస్తుంది. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ శాటిలైట్, భారతదేశంలో ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించడం మన యువత ఆవిష్కరణల పట్ల, దేశ నిర్మాణం పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. గెలాక్సీఐ వ్యవస్థాపకులకు, మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

అంతరిక్ష రంగంలో మరో చారిత్రక ఘట్టం నమోదైంది. భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ ఉపగ్రహం 'మిషన్ దృష్టి'ని విజయవంతంగా ప్రయోగించారు. అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి 'స్పేస్ ఎక్స్'కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. శత్రువుల కదలికలను ఇట్టే పసిగట్టే ఈ శాటిలైట్, ఇప్పుడు పాకిస్థాన్, చైనాలకు కొత్త తలనొప్పిగా మారబోతోంది. మిషన్ దృష్టి విజయవంతం కావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

**అత్యంత పెద్ద ప్రైవేట్ ఉపగ్రహం** : 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి'ని బెంగళూరుకు చెందిన ప్రైవేట్ స్టార్టప్ సంస్థ 'గెలాక్స్ఐ' రూపొందించింది. భారత ప్రైవేట్ కంపెనీ నిర్మించిన ఇప్పటివరకు అతి పెద్ద ఉపగ్రహంగా నిలిచింది. ఇది ఆప్టోసార్ అనే ప్రత్యేక హైబ్రిట్ వ్యవస్థ. అందులో ఎలక్ట్రో-ఆప్టికల్ (ఈఓ) , సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఎస్ఏఆర్) సెన్సర్ల సాంకేతికతతో పనిచేస్తుంది. ప్రపంచ అంతరిక్ష చరిత్రలో ఈ తరహా టెక్నాలజీతో పనిచేసే మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషం. సాధారణ ఉపగ్రహాలు కేవలం వెలుతురు ఉన్నప్పుడు మాత్రమే స్పష్టమైన చిత్రాలను తీయగలవు. అయితే 'మిషన్ దృష్టి' మాత్రం పగలు, రాత్రి అనే తేడా లేకుండా వాతావరణం ఎలా ఉన్నా అత్యంత స్పష్టమైన చిత్రాలను పంపే సామర్థ్యం కలిగి ఉంది. ఇందులో ఉన్న 'సింథటిక్ అపర్చర్ రాడార్' దట్టమైన మబ్బులను సైతం చీల్చుకుని, ఎలాంటి లైటింగ్ లేని కటిక చీకటిలోనూ భూమిపై ఉన్న వస్తువులను స్పష్టంగా ఫోటోలు తీయగలదు. శత్రువుల బంకర్లు, వాహనాల కదలికలు, సరిహద్దుల్లో చొరబాట్లను ఎప్పటికప్పుడు అత్యంత కచ్చితత్వంతో దృష్టి శాటిలైట్ పసిగట్టగలదు.

**పలు ఉపయోగాలు** : ఇది ఏకకాలంలో ఆప్టికల్, రాడార్ డేటాను సేకరించి, అవుట్‌పుట్‌లను ఒకే చిత్రంగా మిళితం చేస్తుంది. దీంతో సాధారణ ఉపగ్రహాల కంటే 3 రెట్లు ఎక్కువ ఉపయోగకర సమాచారం లభిస్తుంది. మిషన్ దృష్టి ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, వ్యవసాయ పర్యవేక్షణ, సరిహద్దు భద్రత, మౌలిక వసతుల ప్రణాళిక లాంటివి మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రస్తుతం నిర్వహిస్తున్న 29 భూమి పరిశీలన ఉపగ్రహాలకు ఇది అనుబంధంగా పనిచేస్తుంది.

**పాక్, చైనాకు తలనొప్పి** : 'దృష్టి' శాటిలైట్ అందుబాటులోకి రావడం పాకిస్థాన్, చైనాలకు నిజంగా పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. రక్షణ రంగంలో నిఘా కోసం ఇకపై విదేశీ శాటిలైట్లపై ఆధారపడాల్సిన అవసరం భారత్‌కు ఉండదు.

మిగతా 2లో...



# నిరుద్యోగ యువత భవితకు ఎమ్మెల్సీ ఆలపాటి భరోసా

- **ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభింభించిన ఎమ్మెల్సీ ఆలపాటి**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్)** : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం రెండో బ్యాచ్ ప్రారంభమవుతోంది.


ఇప్పటికే తొలి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు ప్రతిభావంతంగా ప్రదర్శన ఇస్తూ, ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగాల కోసం నిర్వహించిన పోటీ పరీక్షలను విజయవంతంగా రాశారని నిర్వాహకులు తెలిపారు. ఫలితాల కోసం వారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ విజయోత్సాహంతో మరింత మంది యువతకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో బ్యాచ్-II ప్రారంభిస్తున్నట్లు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ప్రకటించారు.

**పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ** : కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల కోసం జరిగే పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ శిక్షణ ప్రణాళికను రూపొందించారు.

మిగతా 2లో...




# దేశ అభివృద్ధిలో బీజేపీ భాగస్వామ్యం కీలకం



- **'మన ఊరు - మన జెండా' కార్యక్రమంలో బీజేపీ జెండా ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్**

**తూర్పు గోదావరి (జర్నలిస్ట్ ఫైల్)** : తూర్పు గోదావరి జిల్లా ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామంలో "మన ఊరు -మన జెండా" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. 2 లో..

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం.. 9 మంది సజీవ దహనం



**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)** : దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో ఒక భవనంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషాద ఘటనలో నవజాత శిశువు సహా 9 మంది సజీవదహనమయ్యారు.

మిగతా 2లో...

# మహానాడుకు స్థలాలు పరిశీలించాం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : మహానాడుకు పలుచోట్ల స్థలాలను పరిశీలించామని, నివేదికను జాతీయ పార్టీకి పంపామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో పసుపు పండగ పనులు ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. 44 ఏళ్ల కిందట ఎన్టీఆర్ టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహానాడు జరుగుతోందని, మహానాడుని నెల్లూరులో నిర్వహించాలని సీఎం చంద్రబాబు, లోకేష్ నిర్ణయించారని మంత్రి ఆనం వివరించారు. ఉత్తరాంధ్రలో ప్రఖ్యాత పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగాయని గుర్తు చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు వస్తారని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థల్లో రెండోదైన గూగుల్‌కి శంకుస్థాపన జరిగిందని, అందుకే శ్రీకాకుళంలో నిర్వహించ తలపెట్టిన మిగతా 2లో...

# ప్రశాంతంగా నీట్ యూజీ పరీక్ష



- **హాజరైన 20 లక్షలకు పైగా విద్యార్థులు**
- **25 పట్టణాల్లో 180 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ**
- **పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన నిబంధనలు అమలు**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : వైద్య విద్య కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)-2026 ఆది వారం ప్రశాంతంగా జరిగింది. నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) దేశవ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహించింది.

మిగతా 2లో...

# రైతుకు వెన్నుదన్నుగా ఉంటాం



- **కష్టాల్లో ఉన్న రైతులకు అండగా కాన్వాయ్ ఆపి ధైర్యాన్నిచ్చిన మంత్రి దుర్గేష్...కానూరు వద్ద ధాన్యం రాశుల పరిశీలన**
- **ఆకస్మిక వర్షాలకు దెబ్బతిన్న ధాన్యాన్ని మంత్రి దుర్గేష్ కు చూపించిన రైతాంగం.. చివరి గింజ వరకు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసానిచ్చిన మంత్రి దుర్గేష్**
- **ఆధునిక సాగు వైపు అడుగులు వేయాలని రైతులకు మంత్రి దుర్గేష్ పిలుపు**

**నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్)** : ప్రజల కష్టమే తన కష్టంగా భావించే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ క్షేత్రస్థాయిలో రైతులతో మమేకమై తన నిఖార్సైన రైతు పక్షపాత వైఖరిని మరోసారి నిరూపించుకున్నారు. తణుకు మండలం వేల్పూరులో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా, మార్గమధ్యలో నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు సమీపంలో రోడ్డుపై ధాన్యం ఆరబోసిన రైతులను చూసి మంత్రి దుర్గేష్ తన కాన్వాయ్‌ను ఆపారు. నేరుగా రైతుల వద్దకు వెళ్లి ఆకస్మిక వర్షాల వల్ల దెబ్బతిన్న ధాన్యాన్ని 2 లో..

# చేనేతలకు ఆదాయం, ఆరోగ్యం.. ఇదే కూటమి లక్ష్యం



- **రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**శ్రీసత్యసాయి(జర్నలిస్ట్ ఫైల్)** : చేనేతలకు ఏడాది పాటు అధిక ఆదాయంతో కూడిన ఉపాధి కల్పనతో ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఉచిత విద్యుత్ పథకంతో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలిగిందన్నారు. రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులను పెంచడంతో పాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా టెక్స్ టైల్స్ పార్కులు, మెగా, మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన చేనేతలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం కొత్తపల్లిలో పలువురు చేనేత కుటుంబాలను మిగతా 2లో...

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)** :అస్సాం, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 29 వరకూ మొత్తం 823 సీట్లలో పోలింగ్ జరుగగా, కీలకమైన ఓట్ల లెక్కింపునకు కౌంట్‌డైన్ మొదలైంది. మే 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుండటంతో ఎన్నికల కమిషన్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో ఎవరు అధికారాన్ని చేపట్టనున్నారనేది మరి కొద్ది గంటల్లోనే తేలనుంది.

తమిళనాడులో తిరిగి అధికారాన్ని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ఆశిస్తుండగా, అస్సాంలో హిమంత్ బిశ్వ శర్మ, కేరళలో పినరయి విజయన్ తిరిగి ఆధికారంలోకి వస్తామని చెబుతున్నారు. పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ, బీజేపీలు ఎవరికి వారే అన్నట్టుగా గెలుపుపై ధీమాతో ఉన్నాయి.

**ఎగ్జిట్ పోల్స్‌ను అవలోకిస్తే..**

**బెంగాల్‌లో..** : పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ టీఎంసీకి ఈసారి గట్టిదెబ్బ తగలనుందని, బీజేపీని విజయం వరించనుందని ఒకట్రెండు వినహా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే ఎగ్జిట్ పోల్ ఫలితాలను మమతాబెనర్జీ తోసిపుచ్చారు. 200కు పైగా సీట్లతో తాము నాలుగోసారి అధికారంలోకి రాబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

**కేరళలో..** : కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ విజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్స్ పోల్స్ అంచనా వేశాయి. మొత్తం 140 సీట్లలో యూడీఎఫ్ 78-90 సీట్లు గెలుచుకుంటుందని 'యాక్సిస్ మై ఇండియా' ఎగ్జిట్ పోల్ అంచనా వేయగా, మిగతా 2లో...

# పవన్ కల్యాణ్ సంకల్పం వెలుగులు నింపింది: పీవీ సింధు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు ఏపీ ప్రభుత్వం చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్ల'పై ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ప్రశంసలు కురిపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంకల్పంతో పల్లెల్లో వెలుగులు నిండుతున్నాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇంకుడు కాలువలతో కూడిన ఈ వినూత్న వ్యవస్థ మురుగు రహిత గ్రామాలను ఆవిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పీవీ సింధు పేర్కొన్నారు.

**డ్రెయిన్లతో పోలిస్తే ఖర్చు ఆదా :** సాధారణ సిమెంట్ డ్రెయిన్లతో పోలిస్తే ఈ మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం 80 శాతం ఖర్చును ఆదా చేస్తోందని సింధు గుర్తుచేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ సంకల్పం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. తక్కువ ఖర్చుతో పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం అభినందనీయమని పీవీ సింధు వెల్లడించారు.

**పీవీ సింధుకి ధన్యవాదాలు :** పల్లె ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతపై మ్యాజిక్ డ్రెయిన్లు చూపుతున్న సానుకూల ప్రభావంపై తన విలువైన అభిప్రాయాన్ని పంచుకున్న పీవీ సింధుకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామ వికాసం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సమాజంలోని ప్రముఖుల నుంచి లభిస్తున్న మద్దతు ఎంతో స్ఫూర్తిదాయకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఢిల్లీ షాదారా అగ్నిప్రమాద బాధితులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటన





**ఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** ఢిల్లీలోని షాదారా జిల్లాలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ, కేంద్ర ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సాయాన్ని ఆయన ప్రకటించారు. ప్రధాని మోదీ ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా ప్రకారం, మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నారు.

అలాగే, ఈ అగ్నిప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారికి రూ. 50 వేల చొప్పున పరిహారం అందించనున్నట్లు వెల్లడించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఈ సందర్భంగా

# వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో చాలా అక్రమాలు జరిగాయని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీవారి ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన ధ్వజమెత్తారు. అప్పటి పాలకమండలి నిబంధనలను తమకు అనుకూలంగా సడలించి స్వామివారి పట్ల అపచారం చేసిందని, ఈ పాపంలో భాగస్వాములైన అధికారులపై, మాజీ చైర్మన్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భానుప్రకాశ్‌రెడ్డి హెచ్చరించారు.

సింఘాల్, ధర్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి వంటి వారు చేసిన తప్పులపై ప్రస్తుత పాలక మండలిలో సమగ్రంగా చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని భానుప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. స్వామివారి చెంత అపచారానికి ఒడిగట్టిన వారు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారందరినీ చట్టరీత్యా శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# పాలకొల్లులో మంత్రి నిమ్మల సుడిగాలి పర్యటన.. అభివృద్ధి పనులకు



**పాలకొల్లు(జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని 1 నుంచి 15 వార్డుల పరిధిలో సుమారు రూ.3.8 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన పేదలందరికీ గృహాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. వచ్చే జులై నాటికి మిగిలిన లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్లను అందజేస్తాం. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి ద్వారా 13 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందించాం' అని అన్నారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇరాన్‌పై మళ్లీ దాడులా? ట్రంప్ హెచ్చరికలు- 14 పాయింట్ల ప్రతిపాదనపై అనుమానాలు!



**ఇంటర్నేషనల్ డెస్క్( జర్నలిస్ట్ ఫైల్) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై కఠిన వ్యాఖ్యలు చేసి అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తతలను పెంచారు. ఇరాన్ తప్పుగా ప్రవర్తిస్తే మళ్లీ సైనిక దాడులు ప్రారంభించే అవకాశముందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ ఫ్లోరిడాలో ఎయిర్ ఫోర్స్ వన్ ఎక్కే సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్, అవసరమైతే మిలిటరీ యాక్షన్ మళ్లీ చేపట్టడాన్ని తిరస్కరించలేమన్నారు.

"ఇరాన్ ఏదైనా తప్పు చేస్తే, లేదా పరిస్థితులు అదుపు తప్పితే మళ్లీ దాడులు జరగవచ్చు. అది పూర్తిగా ఒక అవకాశమే" అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తున్నామని, వెంటనే నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ఇరాన్‌తో జరుగుతున్న చర్చల గురించి కూడా ట్రంప్ స్పందించారు. చర్చలు కొనసాగుతున్నప్పటికీ, తెహ్రాన్‌లో స్పష్టమైన నాయకత్వం లేకపోవడం సమస్యగా మారిందన్నారు.

**అదే జరిగితే మళ్లీ బలపడే అవకాశం! :** "ఇరాన్ ఒప్పందం చేయాలనుకుంటోంది. కానీ వారి నాయకత్వం గందరగోళంలో ఉంది. అసలు ఎవరు నాయకుడు అన్నది వారికి తెలియడం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఇరాన్ సైనిక సామర్థ్యాల విషయానికొస్తే, ముఖ్యంగా క్షిపణి తయారీ వ్యవస్థను పూర్తిగా తొలగించాలని అమెరికా లక్ష్యంగా పెట్టుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "ఆ సామర్థ్యాన్ని పూర్తిగా తొలగించాలి. అది జరిగితే, వారు మళ్లీ బలపడే అవకాశం తగ్గుతుంది" అని ఆయన చెప్పారు.

ఇదే సమయంలో, ఇరాన్ తాజాగా అమెరికాకు సమర్పించిన 14 పాయింట్ల ప్రతిపాదనపై ట్రంప్ తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను త్వరలో సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే, అది ఆమోదయోగ్యంగా ఉండకపోవచ్చని ముందుగానే సంకేతాలు ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్టులో ట్రంప్, "ఇరాన్ చేసిన చర్యలకు ఇప్పటికీ సరిపడా మూల్యం చెల్లించలేదు. అందుకే వారి ప్రతిపాదనను అంగీకరించడం కష్టమే అనిపిస్తోంది" అని పేర్కొన్నారు.

గత 47 సంవత్సరాల్లో ప్రపంచానికి ఇరాన్ కలిగించిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ప్రణాళికపై ట్రంప్ ఇలా! :** మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ 14 పాయింట్ల ప్రణాళిక పూర్తి వివరాలు ఇంకా తనకు అందలేదని ట్రంప్ చెప్పారు. "ప్రస్తుతం దాని కాన్సెప్ట్ గురించి మాత్రమే చెప్పారు. పూర్తి వివరాలు త్వరలో వస్తాయి. చూసి తర్వాత నిర్ణయం చెబుతాను" అని అన్నారు. ఇరాన్ ప్రతిపాదనలో యుద్ధాన్ని పూర్తిగా ముగించే విధంగా సమగ్ర ప్రణాళిక ఉందని సమాచారం. లెబనాన్ వంటి ప్రాంతాల్లో కూడా శాంతి నెలకొల్పే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. అమెరికా ముందుగా ఇచ్చిన 9 పాయింట్ల ప్రతిపాదనలో రెండు నెలల కాలపరిమితితో కాల్పుల విరమణ సూచించగా, ఇరాన్ మాత్రం 30 రోజుల్లోనే శాశ్వత పరిష్కారం కావాలని పట్టుబడుతోంది. ఇక యూరప్‌తో అమెరికా సంబంధాల విషయానికొస్తే, ట్రంప్ వ్యాఖ్యలు మరింత వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా ఫ్రెడరిచ్ మెర్జ్‌పై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. జర్మనీ దేశీయ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. జర్మనీ చాన్సలర్ మెర్జ్ పనితీరు సరిగా లేదని ట్రంప్ విమర్శించారు. "అక్కడ ఇమ్మిగ్రేషన్, ఎనర్జీ, ఉక్రెయిన్ సమస్యలు ఉన్నాయి. వాటిని చూసుకోవాలి" అని అన్నారు. ఇరాన్ విషయంలో అమెరికాను విమర్శించడం సరికాదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో జర్మనీలో ఉన్న అమెరికా సైనిక బలగాలను తగ్గించేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే 5,000 మంది సైనికులను వెనక్కి పిలవాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ, అది ఇంకా పెరిగే అవకాశం ఉందని ట్రంప్ స్పష్టం చేశారు. "మేము చాలా పెద్ద స్థాయిలో తగ్గిస్తున్నాం. 5,000 కంటే ఎక్కువే తగ్గిస్తాం" అని తెలిపారు. ఈ నిర్ణయం యూరప్ దేశాలతో అమెరికా మధ్య ఉన్న విభేదాలను మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఇరాన్‌పై సైనిక చర్యల విషయంలో యూరప్ దేశాలు పూర్తి మద్దతు ఇవ్వకపోవడం అమెరికాకు అసంతృప్తిని కలిగించినట్లు తెలుస్తోంది. ఇక ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల నుంచి కూడా అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకునే అవకాశాన్ని ట్రంప్ సూచించారు. ఈ చర్యలు నాటో కూటమిలో విభేదాలకు దారితీయవచ్చని అంతర్జాతీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఉద్యోగంలో దివ్యాంగులు... ప్రతిభతో అందరికీ సాటి!

- **దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**
- **హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు**
- **ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్**

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** దివ్యాంగులు ఉద్యోగ విధుల్లో ఎవరికీ తీసిపోరని, వారికి ఉన్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించి, సరైన అవకాశాలు కల్పిస్తే మరింత ప్రతిభ కనబరుస్తారని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు.

ఆదివారం నగరంలోని గాంధీనగర్, ఏపీ ఎన్‌జీవో హోమ్‌లో ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీహెచ్‌హెచ్‌ఈఏ), అమరావతి నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 17 మంది సభ్యులతో కూడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కార్యవర్గ సభ్యులకు విద్యాసాగర్ అభినందనలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్‌జీజీవో ఎప్పుడూ కృషిచేస్తోందని పేర్కొన్నారు. వారి హక్కుల సాధనపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోందన్నారు. కార్యాలయాల్లో సౌకర్యాలు, కమ్యూనికేషన్ సదుపాయాలు మెరుగుపరిస్తే వారి పనితీరు మరింత మెరుగవుతుందని చెప్పారు. ప్రభుత్వం కూడా దివ్యాంగ ఉద్యోగుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఎన్నికల అధికారి, ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.రంజీత్ కుమార్ నాయుడు ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులు ఎల్.రజనీష్‌బాబు, సహాయ ఎన్నికల అధికారి అశోక్‌బాబులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల్లో అధ్యక్షుడిగా వి. కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎ. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎ. కన్నా, మరియు కోశాధికారిగా ఎస్కే. ఇమామ్ ఖాసిం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా సి.హెచ్. రవి కుమార్, పి.హెచ్. శ్రీరాములు, ఎం. రవి దుర్గాప్రసాద్, కె. సత్యనారాయణ; కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం. శివ నాగ సంతోష్; జాయింట్ కార్యదర్శులుగా ఆర్. శ్రీనివాసరావు, పి.లక్ష్మి, ఎం. విజయ ప్రసాద్, డి. సతీష్; మరియు కార్యదర్శులుగా టి.టి. దుర్గాప్రసాద్, వి. దేవ రాజులు, జి. శ్రీనివాసరావు, ఎస్. కిషోర్ మొత్తం 17 మంది సభ్యులు రాబోయే 3 సంవత్సరాల పాటు పదవుల్లో కొనసాగుతారు. ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ కార్యవర్గం నిరంతరం కృషి చెయ్యాలని ఎన్నికల అధికారి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# వడగాల్పుల వేళ .... వాతావరణ శాఖ చల్లని కబురు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** భారతదేశంలో ఈ ఏడాది అసాధారణమైన వాతావరణ మార్పులు కలగనున్నాయి. సాధారణంగా మే నెల అంటే భానుడి భగభగలు, వడగాలులతో అల్లాడిపోయే ప్రజలకు ఈసారి వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. 2026 మే నెలలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎమ్‌డి అంచనా వేసింది. ఈ వర్షపాతం దీర్ఘకాల సగటు కంటే 110 శాతానికి పైగా మించి ఉంటుందని వెల్లడించింది.1971 నుండి 2020 మధ్య నమోదైన డేటా ప్రకారం.. మే నెలలో దేశవ్యాప్త సగటు వర్షపాతం 64.1 మి.మీ. అయితే ఈ ఏడాది దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురవనున్నాయి. ఇది పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా వేసవి ఆరంభంలో వచ్చే తీవ్రమైన వడగాలుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వడగాలుల స్థానంలో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి: టీఎన్‌యూఎస్

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) పిలుపునిచ్చింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు వెలువడడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు.

కాబట్టి ప్రభుత్వ బడులపై ఉన్న చిన్నచూపును మానుకుని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు.

# ప్రశిక్షణతో బీజేపీ బలోపేతానికి దిశానిర్దేశం



- **ఈ నెల 16,17 తేదిల్లో గుంటూరు జిల్లాలో శిక్షణ కార్యక్రమం**
- **రాబోయే కార్యక్రమాలపై బీజేపీ సన్నాహక సమావేశం**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** రాబోయే రోజుల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, జిల్లా స్థాయి ప్రశిక్షణపై బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లా కార్యాలయం వాజ్‌పాయ్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ, ఈ నెల 16, 17 తేదీలలో గుంటూరు జిల్లా నంబూరులోని వీవీఐటీ కాలేజీలో రెండు రోజుల పాటు జిల్లా స్థాయి ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. అలాగే "మన ఊరు – మన జెండా" కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం, వార్డులో పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. జిల్లా పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌ఏ-2లను ఏర్పాటు చేసి, బీఎల్‌ఓలతో కలిసి ఓటర్ల వివరాలు సేకరించాలని తెలిపారు. ఓటర్లు ఎక్కడ నివసిస్తున్నారు, ఎంతకాలంగా ఉన్నారు, ఏ రాష్ట్రం నుంచి వచ్చారు వంటి వివరాలను సేకరించాలని సూచించారు.

శిక్షణ కార్యక్రమానికి జిల్లా సమన్వయకర్తగా హాజరైన రాంపల్లి జగన్నాథ శాస్త్రి మాట్లాడుతూ, సంస్థాగత బలోపేతానికి శిక్షణా తరగతులు కీలకమన్నారు. ఇప్పటికే మండల స్థాయిలో శిక్షణ పూర్తయ్యిందని, ఇప్పుడు జిల్లా స్థాయిలో రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు క్రమశిక్షణ పాటిస్తూ పార్టీ సిద్ధాంతాలను లోతుగా అవగాహన చేసుకుని కార్యకర్తలకు చేరవేయాలని సూచించారు. వక్తల ద్వారా అనేక అంశాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో జూపూడి రంగరాజు, కొత్తూరి వెంకట సుబ్బారావు, భీమినేని చంద్రశేఖర్, సీహెచ్ యశ్వంత్, దర్శనపు శ్రీనివాస్, యడ్లపాటి స్వరూపరాణి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, జగ్గారపు శ్రీనివాసరావు, పాలపాటి రవికుమార్, చరక కుమార్ గౌడ్, తాడువాయి రామకృష్ణ, బజరంగ్ రామకృష్ణ, కుద్దుస్, బ్రహ్మయ్యతో పాటు జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ గిన్నిస్ రికార్డు- సముద్ర గర్భంలో అతిపెద్ద మువ్వన్నెల జెండా రెపరెపలు



**అండమాన్ నికోబార్ :** సముద్రపు నీటి అడుగునా అతిపెద్ద మువ్వన్నెల భారత జాతీయ జెండా రెపరెపలాడింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని రాధానగర్ బీచ్‌లో నిర్వహించిన ఈ అద్భుత విన్యాసంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు పుటల్లోకి భారత్ ఎక్కింది. ఈ విన్యాసం అంత ఆషామాషీగా జరగలేదు. సముద్ర జలాల అడుగున భారత జాతీయ జెండాను ప్రదర్శించేందుకు 223 మంది స్కూబా డైవర్లతో కూడిన టీమ్ ఏకకాలంలో సమన్వయంతో పనిచేసింది. ఈ విన్యాసపు విజయం కచ్చితత్వం, ధైర్యం, జాతీయతా భావానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ అరుదైన విన్యాసంలో భారత నౌకాదళం, పోలీసు విభాగాల సిబ్బందితో పాటు ముగ్గురు స్కూలు పిల్లలు ఫతే జహాన్ సింగ్ (16), లావణ్య ఎయిర (15), రణ్ విజయ్ సింగ్ (14) కూడా పాల్గొన్నారు. ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి రిషి నాథ్ అధికారికంగా ధ్రువీకరించి, లెఫ్టినెంట్ గవర్నర్ డీకే జోషికి సర్టిఫికెట్‌ను అందజేశారు. భారత్‌ను అంతర్జాతీయ స్థాయి స్కూబా డైవింగ్ హబ్‌గా గుర్తించేలా చేయడం, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

**సముద్ర గర్భంలో ఆవిష్కరించిన జెండా విశేషాలు :** సముద్ర గర్భంలో ఇంత పెద్ద సైజు జాతీయ జెండాను ఆవిష్కరించి గిన్నిస్ రికార్డును సృష్టించడం ఇదే తొలిసారి. 2026 మే 2న అండమాన్ నికోబార్ దీవుల్లోని ప్రఖ్యాత రాధానగర్ బీచ్‌లో ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.

సముద్ర జలాల అడుగున ఆవిష్కరించిన భారత జాతీయ జెండా సైజు 2,400 చదరపు మీటర్లు. దీని పొడవు 60 మీటర్లు, వెడల్పు 40 మీటర్లు.

ఈ రికార్డును సృష్టించిన జెండాను పాలిస్టర్ మెటీరియల్‌తో తయారు చేయించారు. సముద్ర గర్భంలో జెండాను ఆవిష్కరించేటప్పుడు ఎదురయ్యే నీటి ఒత్తిడి, సముద్రపు అలల తాకిడిని తట్టుకోవడానికి, నీటిలో చిక్కుకోకుండా సాఫీగా విచ్చుకోవడానికి ఈ మెటీరియల్‌ను ఎంచుకున్నారు. పాలిస్టర్ మెటీరియల్‌తో తయారైనందున జెండా బరువు తక్కువే.

అంతకుముందు కేవలం చేతితో వడికిన, చేతితో నేసిన ఖాదీ (కాటన్, సిల్క్, ఉన్ని) జెండాల ప్రదర్శనకు మాత్రమే అనుమతి ఉండేది. ఇప్పుడు మెషీన్ ద్వారా తయారైన పాలిస్టర్ జెండాలకు కూడా అనుమతి ఉంది.

**భారత్ అసాధ్యాలను సుసాధ్యం చేస్తోంది : బీజేపీ**

'ఇప్పుడు భారత్ కొత్త మైలురాళ్లను సాధించడమే కాకుండా, వాటికి సరికొత్త నిర్వచనం ఇస్తోంది. మొట్ట మొదటిసారిగా అండమాన్ నికోబార్ దీవుల్లో సముద్ర జలాల అడుగున అతిపెద్ద భారత జాతీయ జెండాను ఎగురవేయడం అద్భుతం. దీంతో మన దేశం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. సముద్రపు అలల కింద జాతీయ జెండాను ఆవిష్కరించడం అనేది భారత్ కచ్చితత్వం, ధైర్యం, జాతీయతా భావాలకు ఒక శక్తివంతమైన నిదర్శనం. ఇది ఒక రికార్డు మాత్రమే కాదు. నిరంతరం తన పరిమితులను అధిగమిస్తున్న బలమైన భారతదేశానికి ప్రతిబింబం. ఒకప్పుడు అసాధ్యం అనిపించిన వాటిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతదేశం సాధిస్తోంది. ప్రపంచం దృష్టిని ఆకర్షించే ప్రమాణాలను నెలకొల్పుతోంది' అని కొనియాడుతూ బీజేపీ ఒక ట్వీట్ చేసింది.

**సముద్రపు లోతుల్లో అతిపెద్ద త్రివర్ణ పతాకం :** 'అండమాన్ సముద్రపు లోతుల్లో అతిపెద్ద త్రివర్ణ పతాకం తన వైభవాన్ని ప్రదర్శిస్తూ ప్రపంచ రికార్డును నెలకొల్పింది' అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ వ్యాఖ్యానించారు. అండమాన్ నికోబార్ దీవుల్లోని సముద్ర గర్భంలో అతిపెద్ద భారత జాతీయ జెండాను ఆవిష్కరించారని ఢిల్లీకి చెందిన బీజేపీ నేత, మంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ పేర్కొన్నారు. దీంతో మన దేశం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటును సాధించిందని తెలిపారు. ఇది మన దేశంలోని ప్రతీ పౌరుడికి గర్వకారణమని అన్నారు. ఇది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. మన సైనికులు, యువత సామర్థ్యాలను ఈ విజయం ప్రతిబింబిస్తుందని వెల్లడించారు.

## ఎంపీ వద్దిరాజు తన సోదరులతో కలిసి స్వర్గస్తులైన తల్లిదండ్రులకు ఘన నివాళులు



మహబూబాబాద్, మే 03 (జర్నలిస్ట్ ఫైల్) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన చిన్నమ్మ, సోదరులు, కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి స్వర్గస్తులైన తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మలకు ఘనంగా నివాళు లర్పించారు. వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్,వద్దిరాజు రవిచంద్ర, వద్దిరాజు వెంకటేశ్వర్లు తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ 12వ వర్ధంతి (తద్దినం,ఆబ్దికం) సందర్భంగా శనివారం స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో పూజ చేసి పిండ ప్రదానం చేశారు.ఆ తర్వాత వారు తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం రూపొందించిన స్మృతి వనం సందర్శించి కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు.నారాయణ-వెంకటనర్సమ్మ చిత్రపటాలకు వద్దిరాజు కమలమ్మ, కిషన్-శశిరేఖ, దేవేందర్ ఇందిర, రవిచంద్ర, వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,మోహన్-వాసవి, వెంకటేశ్వర్లు, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్, సంగిశెట్టి లక్ష్మీ నారాయణ, సంగిశెట్టి రాంమూర్తి-పద్మలు పూలదండలు వేసి,పూలుజల్లి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే,వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్ర,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు గిరినందన్,వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి) తదితరులు నారాయణ -వెంకటనర్సమ్మల చిత్రపటాలకు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు సుమారు 60 మంది బ్రాహ్మణులకు నిత్యావసరాలతో పాటు కొంత పారితోషికాన్ని అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుమారులు ఏర్పాటు చేసిన అన్నదానానికి సుమారు 600 మంది హాజరయ్యారు.



## కామ్రేడ్ ముత్యాల సత్యవతి ఆశయ సాధనకు కృషి చేద్దాం

### సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



భద్రాచలం, మే 03 (జర్నలిస్ట్ ఫైల్): సిపిఎం పార్టీ సీనియర్ సభ్యురాలు, ఐద్వా నాయకులు అమరజీవి కామ్రేడ్ ముత్యాల సత్యవతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. కామ్రేడ్ ముత్యాల సత్యవతి తొమ్మిదవ వర్ధంతి సభ వార్డు కన్వీనర్ కనక శ్రీ అధ్యక్షతన శనివారం జరిగింది. సత్యవతి చిత్రపటానికి సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, 20వ వార్డు మెంబర్ ఇరప అనసూయ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ సత్యవతి కడవరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం జెండాను భుజాన మోసారని అన్నారు. ఆమె పార్టీ కార్యక్రమాలలోనూ, ఐద్వా కార్యక్రమాలలోనూ చివరి వరకు చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై కృషి చేశారని అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో పాలకులు మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకుంటున్నారని విమర్శించారు. రానున్న కాలంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పనిచేయడం ద్వారానే కామ్రేడ్ సత్యవతి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళగలుగుతామని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్ మాట్లాడుతూ సత్యవతి పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో ప్రేమతో మెలిగేవారని కష్టసుఖాలలో పాలుపంచుకునే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శులు కాకా రమణ, సీనియర్ నాయకులు ఎన్ వి ఎస్ నారాయణ, బేగం, పార్టీ సభ్యులు చోటిమా,రాధ,నాగలక్ష్మి, మంగమ్మ, దేవి,రుక్మిణి హైమావతి, లక్ష్మీనారాయణ, కుటుంబ సభ్యులు భవాని శారద పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్ర కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

### కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి, సుధాకర్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి, మే 03 (జర్నలిస్ట్ ఫైల్) : సబ్బండ వర్గాల బహుజన బిడ్డగా, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ మలి దశ తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ అయ్యారని రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇస్తుందని కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డిలు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ గోకుల్ నగర్ లో కార్పొరేషన్ నిధుల నుండి రూ" 5 లక్షల వ్యయంతో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పారుపల్లి రవికుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ విచ్చేసి కమిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యంత వెనుకబాటులో ఉన్న వర్గాల కోసం ఈ కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగుతుందని ఇక్కడ ఉండే యువత మహిళలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పుస్తక పఠనం సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకొని రజకుల చైతన్యం అభివృద్ధి కోసం ఈ కమ్యూనిటీ హాల్ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లింగయ్య, కుమార్, కుమారస్వామి, పరమేశ్వర్, రామాంజనేయులు,సుజాత, స్వప్న ,అనిత, కనకరాజు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు కుటుంబానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శ



హైదరాబాద్, ఏలూరు, మే 03 (జర్నలిస్ట్ ఫైల్): అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 22న మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు దశ దిన కర్మ (పెద్ద కర్మ) కార్యక్రమం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరై నాదెండ్ల భాస్కరరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ కి వెళ్ళిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భాస్కరరావు చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా ..రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం,మే 03 (జర్నలిస్ట్ ఫైల్) :సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రయానాబేగం, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, సమగ్ర వైద్య సేవలను అందించడమేనని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ

మే 03 (జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి: ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నాం జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను అందజేస్తున్నాం అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలందించేందుకు ట్రామా, ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నాంబి . మహిళల సాధికారతకు ప్రభుత్వం





ప్రాధాన్యం. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. వడ్డీ లేని రుణాల ను అందజేస్తున్నాం . మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు . ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నాం. అందోల్ లో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు . అందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్‌గా) అభివృద్ధి . 200 కోట్ల రూపాయలతో సింగూర్ లైన్ పనులను ప్రారంభించాం . అందోల్ నియోజకవర్గం లో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి. నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం అందోల్ - జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య మరియు సమగ్ర వైద్య సేవలను అందించడమేనని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలందించేందుకు ట్రామా మరియు ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో పావలా వడ్డీ పథకం, అనంతరం వడ్డీ లేని రుణాల పథకాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు వంటి వనరులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం మరియు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందోల్ ప్రాంతంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్‌గా) అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అలాగే సింగూర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. 200 కోట్ల రూపాయలతో సింగూర్ లైన్ పనులు మొదలయ్యాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికార్లులు, ప్రజలు పాల్గొన్నారు.



## వికారాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ మే 03 (జర్నలిస్ట్ ఫైల్) : మార్క్ఫెడ్ మరియు జిల్లా సహకార మార్కెటింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే తమ మొక్కజొన్నను విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం క్వింటాలకు 2,400 రూపాయల మద్దతు ధర అమలులో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, మార్క్ఫెడ్ జిల్లా నిర్వాహకురాలు రేఖ, జిల్లా సహకార మార్కెటింగ్ సమాఖ్య నిర్వాహకుడు సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో దారుణం

ఖమ్మం,మే 03 (జర్నలిస్ట్ ఫైల్): ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహణ పై సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన లేకపోవడం తో రోజు రోజుకు దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో గల బాలాజీ నగర్ లో గల ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో సర్జరీ కోసం చేరిన సక్కుబాయమ్మ అనే మహిళా . ఆమెకు శుక్రవారం సాయంత్రం వెన్నుపూసకు ఆపరేషన్ చేసి ఐసియులో ఉంచిన వైద్యులు. శనివారం ఉదయం సదరు మహిళకు కడుపులో నొప్పి వస్తుంది ఐసీయూలో కాంపౌండర్ కు తెలియపరిచింది. కాంపౌండర్ సక్కుబాయమ్మ కు ఇంజెక్షన్ చేసిన కొద్దీ నిమిషాల్లో ఆమే మృతి చెందారు. ఉదయం 11 గంటల సమయంలో ఘటన జరగ్గా సక్కుబాయమ్మ బంధువులు డాక్టర్ ఎక్కడ అని కాంపౌండర్ నిలదిశారు. మీ డాక్టర్ ఎక్కడ అని కాంపౌండర్ నిలదీయడంతో 2. 45 గంటల ప్రాంతంలో మూడో ఫ్లోర్ కొచ్చిన డాక్టర్ ఎలా చనిపోయిందని డాక్టర్ని బంధువులు అడగ్గా శరీరం అన్నాక గుండెపోటు రావడం కామన్ అలానే చనిపోయిందంటూ వింత సమాధాన చెప్పాడు. మీరు డాక్టర్ లే ఉండి ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం ఎంతవరకు సబవని బంధువులు డాక్టర్ ని అడిగారు. మీకు అవసరమైతే అటాప్స్ చేయించుకొమని తన రూమ్ లోకి వెళ్లిపోయాడు.దింతో సదర ఆసుపత్రి వైద్యుడు మా హాస్పిటల్ లో పేషెంట్ తాలూకా సంబంధించిన వాళ్ళు న్యూసెన్స్ చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఖమ్మం చెందిన ముగ్గురు ఎస్సైలు, ఓ ఏఎస్ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుళ్లు ఆసుపత్రికి చేరుకున్నారు. నేరుగా పోలీసులు డాక్టర్ ఛాంబర్ లోకి వెళ్లి వారి సూచనల మేరకు మూడు ఫ్లోర్ లో చనిపోయి ఉన్న సక్కుబాయమ్మ మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. సక్కుబాయమ్మ బంధువులు మృతదేహాన్ని ఎక్కడ తీసుకెళ్తున్నారని పోలీసులు అడగ్గా ఎలాంటి సమాచారం బంధువులకు తెలుపకుండా బాడీని అంబులెన్స్ ఏక్కించి ప్రభుత్వ ఆసుపత్రి మార్చరికి తరలించారు.అసల ఈ ఎపిసోడ్ మొత్తంలో మృతురాలు బంధువులు ఎక్కడ న్యూసెన్స్ చేసినట్టు దాఖలాలు కూడా లేవు.మొత్తం ఘటనలో పోలీసులు నేరుగా ఆస్పత్రికి రావడం డాక్టర్ చెప్పిన విషయం విని, మృతురాలి బందువులతో ఒక్క మాటకూడా మాట్లాడకుండా నేరుగా మూడో ఫ్లోర్ లోకి వెళ్లి సక్కుబాయమ్మ మృతదేహాన్ని తీసుకొని కిందికి తీసుకొచ్చి అంబులెన్సులో ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం వింతగా ఉంది. ఈ సంఘటన పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని మృతిని బంధువులు కోరారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 03 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శనివారం సందర్శించారు.సాధారణ తనిఖీలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈవీఎం గోడౌన్ సీళ్లను,పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సిబ్బంది,అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గంగమ్మ జాతర



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ): మైదుకూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఘనంగా ప్రారంభమైన గంగమ్మ జాతర శనివారం పెద్దమ్మ,గంగమ్మ,, మారెమ్మ అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి జంగంపల్లి పురవీధుల వీధుల గుండా గంగమ్మ తల్లి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. స్థానిక గ్రామ ప్రజలు తమ ఇంటి వద్ద టెంకాయ కర్పూరం పసుపు కుంకుమ ఇచ్చి చల్లగా చూడమ్మా తల్లి మ్రొక్కు కూని భక్తిని చాటుకున్నారు. గంగమ్మ కథ అందరినీ ఆకట్టుకున్నది. జై గంగమ్మ తల్లి అంటూ జై గంగమ్మ తల్లి మారుమోగిన జంగంపల్లి ఆదివారం గంగమ్మ తల్లికి బోనాలు కార్యక్రమం ఉంటుందని ప్రజలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాం.

# విద్యుత్ అధికారుల నిర్లక్షంతో వేలాడుతున్న కరెంట్ తీగలు



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ): బ్రహ్మంగారిమఠం మండలం నరసన్నపల్లె లో విధ్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కరెంట్ తీగలు క్రిందకు వేలాడుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల నాయకులు సానా గోవింద్, రెబ్బా నరసింహులు, రాహుల్ కోరారు. శనివారం నరసన్నపల్లెలో వివర్స్ కాలనిలో క్రీందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనిలో చెట్లమధ్యలో ఇండ్లకు దగ్గరగ ఇండ్ల పైన విద్యుత్ తీగలు ఉన్నాయని దీనివల్ల ప్రమదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాటిని మరింత ఎత్తుకు లేపటం,ప్లాస్టిక్ పైపులు తొడగటం లాంటి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఈమధ్యకాలంలో పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్న సంగతి తెలిసిందేనని అయిన కూడా అధికారులు జాగ్రత్తలు తీసుకోకపోవటం సరికాదన్నారు, పలుమార్లుతెలిపిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మామూళ్ళకి అలవాటుపడి లశీచంలేనిదే ఏపని చేయటం లేదని వారు విమర్శించారు వెంటనే అధికారులు తగు చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది

- పదిలో మార్కులు.. భవిష్యత్తుకు పునాదులు
- విద్యార్థులకు ఏ అవసరమొచ్చిన నేనున్నా..
- పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ): "రాష్ట్రంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. మీ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచుతాయని చెప్పడానికి గర్వపడుతున్నాను. రాబోయే రోజుల్లో మీరు ఏ కాలేజీలో చదవాలనుకుంటే అక్కడ తానజ తోడ్పాటు అందిస్తానని మాట ఇస్తున్నాను. ఏ సమయంలోనైనా నా అవసరం వస్తే మా కార్యాలయాన్ని సంప్రదించాలని సూచిస్తున్నాను" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ విద్యార్థులకు భరోసా కల్పించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 17 పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులు 582 మార్కులు, పది మంది విద్యార్థులు 575 మార్కులు సాధించారు. వీరిని ఆదివారం స్థానిక తూర్పు కార్యాలయానికి పిలిపించి ఎమ్మెల్యే నసీర్ వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. రాష్ట్రంలో గత ఏడాది కంటే ఈ సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం పెరగడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విప్లవాత్మక మార్పులే కారణమని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు విద్యా వ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు పాటించటంతోనే ఈ ఫలితాలు సాధ్యమైనవని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.

# కరాటే ఛాంపియన్ కౌశిక్ సాయికి ఘన సత్కారం

- ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిఫ్‌కు సెలెక్ట్ అయిన కౌశిక్ సాయికి అభినందనలు తెలిపిన సిపిఎం, ఎస్ఎఫ్ఐ
- మట్టిలోమాణిక్యాలను ప్రతిభ ఉన్నవారిని ప్రభుత్వం ప్రోత్సహించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ విజ్ఞప్తి



బ్రహ్మంగారి మఠం(జర్నలిస్ట్ ఫైల్ ):శ్రీ,పోతులూరి వీరబ్రహ్మం గారు నివాసగృహం వీధిలో నివాసం ఉండే ఇటుకల ప్రసాద్ తమ్ముడు భాస్కర్ దస్తగిరమ్మల కుమారుడైన కౌశిక్ సాయి ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిఫ్ కు సెలెక్ట్ కావడం పట్ల సిపిఎం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకత్వం ఆనందాన్ని వెల్లబుచ్చి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం ఇటుకల ప్రసాద్ నివాసంలో కౌశిక్ సాయిని కలిసి అభినందనలు తెలియజేశారు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకుమార్ మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన కౌశిక్ సాయి పోరుమామిళ్లలోని వైష్ణవి స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్నాడని బ్రహ్మంగారి మఠలో నివాసముండే గుర్రం శర్వాణి గారి దగ్గర ట్రైనింగ్ తీసుకుంటూ 13 సంవత్సరాల విభాగంలో సౌత్ ఏషియన్ లెవెల్ నందు ౦ంబంగారు పతకాన్ని సాధించడం అనందించదగిన విషయం అన్నారు అలాగే త్వరలో నార్వే దేశంలో జరగబోయే ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ కు ఎంపిక కావడం మండలానికే కాక జిల్లా రాష్ట్రానికి గర్వకారణమన్నారు ఎటువంటి సౌకర్యాలు లేని మండలం నుండి ఇంటర్నేషనల్ కు సెలెక్ట్ కావడం వెనుక కౌశిక్ సాయి పట్టుదల వారి గురువుగారైన గుర్రం శర్వాణిగారి తర్ఫీదు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉందని ఇటువంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని ఉన్నత శిఖరాల అధిరోహించటానికి అన్నిరకాలుగ తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందివ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి హరి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్, అజయ్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రెబ్బ నరసింహులు అంబిశెట్టివెంకట సుబ్బయ్య పాల్గొన్నారు

# పోలేరమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ): వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పాతపాటి పోలేరమ్మ తల్లిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, ఆలయ కమిటీ వారు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖత్నాకు సహకారం అభినందనీయం



- గుంటూరు ముస్లిం అసోసియేషన్ సంకల్పం గొప్పది
- ఖత్నా కార్యక్రమానికి హాజరైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- 300 మందికి ఖత్నా నిర్వహణ
- రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):ఇస్లాంలో పరమ పవిత్రంగా భావించే ఖత్నా కార్యక్రమానికి పూర్తి సహకారం అందించడం అభినందనీయం.. గుంటూరు ముస్లిం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంజుమన్ ఇస్లామియా పాఠశాలలో నిర్వహించిన సామూహిక ఖత్నా కార్యక్రమానికి హాజరుకావటం అల్లా కృపగా భావిస్తున్నాను. గుంటూరు ముస్లిం యూత్ అసోసియేషన్ వారు గత 18 సంవత్సరాలుగా ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పేద ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణ ఖర్చులు, భోజన వసతితోపాటు 15 రోజులపాటు ఉచితంగా మందులు అందించడం గొప్ప విషయం. సుమారు నాలుగు లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేస్తూ 300 మంది పిల్లలకు ఖత్నా నిర్వహించారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి నా వంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించటం చాలా ఆనందంగా ఉంది.

# ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం



- ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్

గుంటూరు(జర్నలిస్ట్ఫైల్) : ఉద్యోగుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు పేర్కొన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, ఉద్యోగుల సమస్యలపై పోరాడే సంఘాలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశంలో స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాష మాట్లాడుతూ, 12వ వేతన సవరణ ఆలస్యమవుతున్న నేపథ్యంలో కనీసం 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా తమ సర్వీసెస్ అసోసియేషన్ నిబద్ధతతో పని చేస్తుందని తెలిపారు.సమావేశంలో భాగంగా గుంటూరు జిల్లా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా రెహమాన్, జిల్లా కార్యదర్శిగా రాఘవరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రవికుమార్, జిల్లా కోశాధికారిగా రాజును ఎన్నుకున్నారు. మహిళా ఉపాధ్యక్షులుగా మణిశ్రీ, మాధవీలత, రోజా నియమితులయ్యారు.ఈ సమావేశంలో శ్రీనివాసరావు, కోటయ్య, విజయకుమారి, భాను, రంగా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి చాంద్ బాష

# స్థానికంగా నివాసం సకాలంలో వైద్య సేవలు

- ప్రభుత్వ వైద్య శాలల పట్ల ప్రజలకు పెరుగుతున్న నమ్మకం
- రాత్రి సమయాలలో అనేక సందర్భాలలో వైద్య సేవలు
- అత్యవసర వైద్య సేవల పట్ల శ్రద్ధ వహిస్తున్న వైద్యధికారి డా స్వర్ణ రాజశేఖర్
- పిహెచ్‌సిలో పెరిగిన డెలివరీలు
- వైద్యశాల డెవలప్మెంట్ మరియు ప్రజలకు మెరుగైన వైద్యసేవ లక్ష్యంగా విధులు
- స్థానిక ప్రజల మన్ననలను పొందుతున్న వైద్యులు డా ఎస్ రాజశేఖర్



కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ): కాకుమాను మండలంలో ప్రాధమిక వైద్య శాల నందు వైద్యధికారి డా స్వర్ణ రాజశేఖర్ స్థానికంగా వైద్యశాల కు కూత వేటు దూరంలోనే నివాసం ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇదే క్రమంలో ఆదివారం అర్ధ రాత్రి 12 గం సమయంలో కాకుమాను కు చెందిన వ్యక్తి కి ఆకస్మాతుగా శ్వాస సమస్య తలెట్టింది. అర్ధ రాత్రి వేల ప్రాణాలు అరచేత పట్టుకొని వైద్య శాలకు రాగ అందుబాటులో ఉన్న వైద్యులు డా రాజశేఖర్ వెంటనే స్పందించి అత్యవసర వైద్య సేవలు అందించారు. ఇదే రీతిలో రాత్రి సమయాలలో పి హెచ్ సి పరిధిలో ఎక్కడ వైద్య సహాయం అవసరమైన సమాచారం అందుకున్న వెంటనే పేషెంట్ పరిస్థితిని బట్టి పెషెంట్ వద్దకే వెళ్లి వైద్యం చేస్తారు. హాస్పిటల్ అభివృద్ధి ఆధునికకరణకు ప్రత్యేకంగా చొరవ చూపారు. వైద్య శాలకు అదునతన పరికరాలను సమాకూర్చడం జరిగింది. వైద్యధికారులు పెషెంట్ ల పట్ల తీసుకుంటున్న తీరు ను బట్టి పి హెచ్ సీ లో డెలివరీ లు సంఖ్య పెరిగింది. గతంలో గర్భిణీ లను డెలివరీ లకు బాపట్ల ఏరియా వైద్య శాల లేక గుంటూరు వెళ్లే పరిస్థితులు ఉండేవి కానీ ప్రస్తుతం కాకుమాను పి హెచ్ సి లోనే నిపుణులైన వైద్య బృందం తో సురక్షిత కాన్పు లు చేస్తున్నారు. అన్ని వేళలా స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు అత్యవసర సమయాలలో అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు సూచనలతో,సిబ్బంది సహకారం తో సాధ్యం : డా. స్వర్ణ రాజశేఖర్**

వైద్య శాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కు జిల్లా వైద్య శాఖ అధికారులు మరియు తోటి సిబ్బంది సహకారం తోనే తాను ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయగలుగుతున్నట్లు తెలిపారు. అందరి సమిష్టి కృషి తో ప్రజలకు సంతృప్తి కర స్థాయిలో సేవలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య శాల లో అదునతన సాంకేతిక పరికరాలు, అనుభవం కలిగిన వైద్య సిబ్బంది ఉచితంగా ప్రజలకు వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నో వేల రూపాయలు ఖర్చులు అయ్యే పరీక్షలు, వైద్య సేవలు ప్రభుత్వ వైద్య శాలలో ఉచితంగ అందిస్తున్నట్లు తెలిపారు.

# ఉత్తరాంధ్ర జిల్లాల్లో 60 మంది టెన్త్ టాపర్లకు ప్రభుత్వ విప్ వేపాడ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

- ప్రభుత్వ విద్యారంగంలో నూతన అధ్యాయం - 'వంద రోజుల ప్రణాళిక'తో టెన్త్ ఫలితాల్లో రికార్డు విజయం
- పాల్గొన్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఉత్తరాంధ్ర విద్యా శాఖ అధికారులు, తల్లిదండ్రులు



అమరావతి(జర్నలిస్ట్ఫైల్) : విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన 'వంద రోజుల ప్రణాళిక'తో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ప్రదర్శన కనబరిచాయని శాసన మండలి ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు కొనియాడారు. విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం నాడు ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలలో పదో తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన 60 మంది విద్యార్థినీ, విద్యార్థులను డా. వేపాడ చిరంజీవిరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు బహుమానం, మెరిట్ సర్టిఫికేట్లతో సత్కరించారు. వారి తల్లిదండ్రులను మరియు ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా గౌరవించారు.

ఈ సందర్భంగా విప్ వేపాడ మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. గత ఏడాది 81.1 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతమై 85.25 శాతానికి ఉత్తీర్ణత పెరిగిందన్నారు. "ప్రధాన పత్రికల మొదటి పేజీల ప్రకటనలు కేవలం కార్పొరేట్ సంస్థలకే సొంతం కాదు, మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకూ ఆ హక్కు ఉందని మీరు నిరూపించారు" అని ఆయన పేర్కొన్నారు. ద్విభాషా క్వశ్చన్ బ్యాంకులు, 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్, మరియు ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' వంటి పథకాలు ఈ విజయానికి దోహదపడ్డాయని అన్నారు.

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అందించిన సంక్షేమ పథకాలు ఒకవైపు.. మరోవైపు కార్యాచరణ ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ సమన్వయంగా సాగడంతో టెన్త్‌లో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు ఇదే ఒరవడి కొనసాగేలా కృషి చేయాలని కోరారు.

విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ.. ఈ ఏడాది పరీక్షా ఫలితాల్లో బాలుర కంటే బాలికలు 5.22 శాతం మెరుగైన ఫలితాలను సాధించి 'భళా బాలిక' అనిపించుకున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, విద్యా శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వీసీ ముత్యాలనాయుడు, మాజీ రిజిస్ట్రార్ ఉమా మహేశ్వరరావు, వైజాగ్ డీఈఓ ప్రేమ్ కుమార్, శ్రీకాకుళం డీఈఓ రవికుమార్, విజయనగరం డీఈఓ మాణిక్యాల నాయుడు, మన్యం జిల్లా డీఈఓ బ్రహ్మాజీ, హనుమంతరావు, వేణు మాస్టర్ తదితరులు మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు నూతన ఒరవడికి నాందిగా పేర్కొన్నారు.

# ప్రశాంతంగా మంగళగిరిలో నీట్ పరీక్ష

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరిలో ఆదివారం ఉదయం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నగరంలోని సికే జూనియర్ కాలేజీ, వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీకే జూనియర్ కళాశాలలో 384 మందికి 370 మంది, వీవర్స్ కాలనీ హైస్కూల్లో 120కి 117 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నీట్ పరీక్ష జరిగినట్లు మంగళగిరి సిటీ కోఆర్డినేటర్, సికె జూనియర్ కాలేజ్ హై స్కూల్ విభాగం ఇన్చార్జి హెచ్ఎం ఏవీఎస్ వరలక్ష్మి తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛ కీలక స్తంభమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిజాన్ని నిర్భయంగా వెలిబుచ్చే స్వేచ్ఛ ఉన్నప్పుడే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.సమాజంలో ఉన్న అన్యాయాలు, అవినీతి, అసమానతలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉందని, ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న పాత్రికేయుల సేవలు అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే వారధిగా పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రస్తుత సమాచార యుగంలో వేగం పెరిగినప్పటికీ, నిజ నిర్ధారణ, నైతిక విలువలు, బాధ్యతాయుత జర్నలిజం మరింత అవసరమని మాధవ్ సూచించారు. అసత్య ప్రచారం, వదంతులు సమాజానికి హానికరమని హెచ్చరిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మీడియా ప్రధాన కర్తవ్యమన్నారు.పత్రికా స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పాత్రికేయులు భయభ్రాంతులు లేకుండా తమ వృత్తిని నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పత్రికా రంగం బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా సత్యనిష్ఠతో, ధైర్యంతో పనిచేస్తున్న పాత్రికేయులకు మాధవ్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ హితానికి మీడియా మరింత బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## వేతన సవరణ కమిషన్ చైర్మన్‌ను తక్షణమే నియమించాలి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ప్రభుత్వాన్ని కోరారు. జూలై 2023 నుంచి అమలులోకి రావాల్సిన 12వ వేతన సవరణ (పీఆర్‌సీ) ఇంకా అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అయినప్పటికీ వేతన సవరణ కమిషన్ చైర్మన్‌ను నియమించకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు.ప్రభుత్వం వెంటనే వేతన సవరణ కమిషన్ చైర్మన్‌ను నియమించి, కనీసం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిలను వేగవంతంగా చెల్లించాలని కోరారు.గత ప్రభుత్వం అమలు చేసిన రివర్స్ పీఆర్‌సీ వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని రజాక్ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు సమయానికి ఖాతాల్లో జమ చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వంపై ఎంతో ఆశలు పెట్టుకున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఆూూా) ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, ఉద్యోగులందరికీ సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపజేయాలని, త్వరితగతిన పదోన్నతులు కల్పించాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని షేక్ అబ్దుల్ రజాక్ విజ్ఞప్తి చేశారు.

## అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



- బాలికల పట్టుదల, తెలివితేటలకు ప్రతి ఒక్కరూ గర్వపడాలి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాత్రమే అత్యుత్తమ ఫలితాలు వస్తాయనే అపోహలు,భ్రమ లను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభా సామర్థ్యాలతో పటాపంచలు చేస్తున్నారని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు.ఆదివారం సురేష్ బాబు ప్రభుత్వ పాఠశాలలో చదివి పది ఫలితాలలో 591 మార్కులతో నియోజకవర్గ టాపర్ గా నిలిచిన పొనుగు మాటి హాసిని ఇంటికి వెళ్లి ఆమెను అభినందించారు.హాసిని కి చదువులో భవిష్యత్తు ప్రణాళికలు పట్ల పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ పట్టుదల, తెలివితేటలతో సమర్థతను చాటుతూ అసాధ్యాలను సుసాధ్యం చేసేలా ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.బాలుర కంటే బాలికలు మరింత మెరుగ్గా ఫలితాలు సాధించడం శుభ పరిణామం అన్నారు.బాలికలు సాధించే మార్కులు వారి యొక్క ఆత్మవిశ్వాసం,గౌరవం వారసత్వానికి పునాదిగా నిలుస్తాయన్నారు.

అత్యంత పేదరికంలో జీవనం సాగిస్తూ ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ మార్కులు సాధించిన హాసిని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాధిస్తున్న విజయాలను సమాజానికి చాటి చెప్పేలా ఉపాధ్యాయులు వారికి సన్మానాలు,బహుమతులతో ప్రోత్సహిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగ ప్రవేశికలోని ముఖ్యాంశాలతో కూడిన పుస్తకాన్ని హాసిని కి సురేష్ బాబు అందచేశారు.ఈ కార్యక్రమంలో నేతలు మద్దాల వెంకటేశ్వరరావు,కోటేశ్వరరావు,కడవకల్లు రవి,స్థానికులు బండి ప్రవీణ్ ,మాతంగి రాజా, రాణి,దాసి సుబ్బారావు,జక్రయ్య,దాసరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు: మంత్రి కందుల దుర్గేష్

- పత్రికా రంగానికి, జర్నలిస్టులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు: మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : జర్నలిస్ట్ ఒక సామాజిక యోధుడని, పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిది అని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మే 3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులందరికీ, పత్రికా రంగానికి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభం వంటిదని, సమాజంలోని వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పౌరుల హక్కులను కాపాడటంలో, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిజం సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి వృత్తిపరమైన స్వేచ్ఛను గౌరవిస్తూనే, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో 'వేగం' కంటే 'విశ్వసనీయత' ముఖ్యమని, తప్పుడు వార్తలను నిరోధిస్తూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని కాపాడటంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ మీడియా, సోషల్ మీడియా జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపాలని సూచించారు. వృత్తిపరమైన సవాళ్లను అధిగమిస్తూ, నిజాన్ని నిర్భయంగా చాటిచెప్పే జర్నలిస్టులందరికీ ఈ దినోత్సవం ఒక స్ఫూర్తిదాయకమైన రోజని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.సత్యమే ఆయుధంగా, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న పత్రికా మిత్రులందరికీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో జర్నలిస్టు పాత్ర అమోఘం అన్నారు..సమాజ హితం కోసం పని చేస్తున్న మీడియా సంస్థలు కూటమి సర్కార్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో చేస్తున్న సమగ్ర అభివృద్ధిని, ప్రజా రాజధాని అమరావతి, పోలవరం తదితర అన్ని అంశాలపై, ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని విరివిగా ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రత్యేకించి పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలకు విశేష ప్రాచుర్యం కల్పించి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి దోహదం చేయాలని కోరారు.

# హత్యలు చేసే పార్టీని ఏమనాలి?

- గొడ్డలి పార్టీ అనే అంటారు రజని
- అధికారంలో ఉన్నప్పుడు ఎంత మందిని మట్టుబెట్టారో గుర్తు లేదా ?
- జగన్ ది కిల్లింగ్ మైండ్ సెట్
- అందుకే 11 సీట్లకు ప్రజలు దించేశారు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ )**:పార్టీ పెట్టినప్పటి నుంచి హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తోన్న వైసీపీని గొడ్డల పార్టీ కాకా ఏమనాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. తమది గొడ్డలి పార్టీయా అంటూ మాజీ మంత్రి విడుదల రజని ప్రశ్నించడంపై ఎమ్మెల్యే నసీర్ ఘాటుగా స్పందించారు. సొంత బాబాయ్ ని చంపినట్లు స్వయాన చెల్లెలు షర్మిల చెప్పింది నిజం కాదా ? కడపలో ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపింది నిజం కాదా ? మంగపేటలో బైరటీస్ గనుల కోసం బీసీ వర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తను చంపింది నిజం కాదా ? పల్నాడులో టీడీపీ సానుభూతిపరుడనే నెపంతో తోట చంద్రయ్యను నరికి హత్య చేసింది నిజం కాదా ? ప్రొద్దుటూరులో నేత కుటుంబానికి చెందిన నందం సుబ్బయ్యను చంపింది నిజం కాదా ? పరిటాల రవిని చంపింది ఎవరు ? మీరు కాదా ? దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసింది మీరు కాదా ? మాస్క్ అడిగిన సుధాకర్ ప్రాణాలను తీసింది మీరు కాదా ? అక్కను వేధిస్తున్నారని చెప్పినందుకు పదేళ్ళ బాలుడు అమర్నాథ్ ను హత్య చేసింది మీరు కాదా ? పుంగనూరులో ప్రతాప్ ను శవంగా మార్చింది మీరు కాదా ? అని ఎమ్మెల్యే నసీర్ ప్రశ్నించారు. ఇన్ని హత్యలు చేసిన వైసీపీని గొడ్డల పార్టీ అంటారని స్పష్టం చేశారు. మాయమాటలతో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ నీచ రాజకీయాలకు తెర తీశారన్నారు.

## 'పవనన్నా.. కాపాడు!'.. మస్కట్‌లో తెలుగింటి మహిళ ఆర్తనాదం వైరల్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అన్నమయ్య జిల్లా వాల్మీకిపురానికి చెందిన షానల్ అనే మహిళ బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లి నరకయాతన అనుభవిస్తున్నారు. తన ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి ఏజెంట్ ద్వారా అక్కడికి వెళ్లిన ఆమె.. యజమాని (సేఠ్) చేతిలో తీవ్ర చిత్రహింసలు ఎదుర్కొంటున్నట్లు మహిళ తెలిపారు. తనను ఓ గదిలో బంధించి, కనీసం అన్నం, నీళ్లు కూడా ఇవ్వకుండా నిత్యం దారుణంగా కొడుతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రాణభయంతో బాత్‌రూమ్‌లో రహస్యంగా రికార్డు చేసిన ఓ వీడియోను ఆమె శనివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. 'సేఠ్‌కు తెలిస్తే నన్ను చంపేస్తాడు.. ఫిట్స్ వచ్చి చనిపోయేలా ఉన్నా.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నే నన్ను కాపాడాలి' అంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. తనకు ఏమైనా జరిగితే తన బిడ్డలు దిక్కులేని వారవుతారని, ఎలాగైనా తనను స్వదేశానికి రప్పించి రక్షించాలని ఆ వీడియోలో దీనంగా వేడుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర సంస్కరణల ఫలితం

- 10వ తరగతి ఫలితాల్లో అద్భుత పురోగతి

**నెల్లూరు(జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర విద్యా సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను గణనీయంగా పెంచాయి. మార్చి 2026లో నిర్వహించిన ఎస్.ఎస్.సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఈ మార్పుకు నిదర్శనంగా నిలిచాయి. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మాత్రమే కాకుండా, వారి సమగ్ర అభ్యాస సామర్థ్యంలోనూ స్పష్టమైన మెరుగుదల నమోదైంది.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అమలు చేసిన బహుళ-స్థాయి వ్యూహం ఈ విజయానికి కారణమైంది. విద్యా ప్రణాళిక, నిరంతర మూల్యాంకనం, లక్ష్యిత జోక్యాలు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ, విద్యార్థుల సంక్షేమం వంటి అంశాలను సమన్వయంతో అమలు చేయడం ద్వారా ఫలితాల్లో విశేష మార్పు వచ్చింది.

**100 రోజుల కార్యాచరణతో కీలక మార్పు** : డిసెంబర్ 6, 2025 నుంచి మార్చి 15, 2026 వరకు అమలు చేసిన "100 రోజుల కార్యాచరణ ప్రణాళిక" ఈ సంస్కరణలకు కేంద్ర బిందువైంది. రాష్ట్రవ్యాప్తంగా 7,000కు పైగా ప్రభుత్వ పాఠశాలలు, 3.77 లక్షలకుపైగా విద్యార్థులు ఈ ప్రణాళిక ద్వారా లబ్ధి పొందారు. ఈ కాలంలో 46 స్లిప్ టెస్టులు నిర్వహించి, విద్యార్థుల అభ్యాసాన్ని నిరంతరం అంచనా వేశారు. 'లీప్' మొబైల్ యాప్ ద్వారా విద్యార్థుల పనితీరును సేకరించి, ప్రత్యేక డాష్‌బోర్డుల ద్వారా ప్రతిరోజూ పర్యవేక్షించారు. రియల్-టైమ్ విశ్లేషణలతో విద్యార్థుల లోపాలను ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టడం సాధ్యమైంది.

**విద్యార్థుల వర్గీకరణతో లక్ష్యిత బోధన** : మొట్టమొదటిసారిగా విద్యార్థులను వారి సామర్థ్యాల ఆధారంగా 'షైనింగ్ స్టార్స్ ' (ఏ, బి గ్రేడ్) మరియు 'రైజింగ్ స్టార్స్' (సీ, డీ గ్రేడ్)గా వర్గీకరించారు. దీనివల్ల ప్రతి వర్గానికి తగిన బోధన పద్ధతులు అమలు చేసి, అభ్యాస ఫలితాలను మెరుగుపరచగలిగారు.

**సంక్షేమం -- విద్యకు తోడ్పాటు** : విద్యా సంస్కరణలకు తోడుగా ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారించింది. పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు అందించడం, కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి చర్యలు విద్యార్థుల హాజరు, ఏకాగ్రత పెరగడానికి దోహదపడ్డాయి.

**ఫలితాల్లో స్పష్టమైన మార్పు** : ఈ సమగ్ర విధానం ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. అన్ని వర్గాల పాఠశాలల్లో విద్యార్థుల పనితీరులో స్పష్టమైన పురోగతి కనిపిస్తోంది. విద్యాశాఖ అధికారులు తెలిపిన ప్రకారం, ఈ సంస్కరణలు భవిష్యత్తులో కూడా కొనసాగించడంతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి - పేదలకు ఆపన్నహస్తం



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రూ.3.28 కోట్లు నేటి వరక ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు పంపిణీ

**కోటబొమ్మాళి(జర్నలిస్ట్ ఫైల్**: రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం మరియు ఆరోగ్య పరిరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నియోజకవర్గానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 5 లక్షల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటి వరకు నియోజక వర్గం, పరిధిలో కాకుండా ఇతర నియోజకర్గాలకు చెందిన లబ్ధిదారులకు రూ.3.28 కోట్లు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేశామని అన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, ఈ సహాయం పేదలకు నిజమైన ఆశాజ్యోతి అవుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే విద్యా రంగానికీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి మరియు మంత్రి అచ్చెన్నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దరఖాస్తు చేసిన వెంటనే మానవతా దృక్పథంతో సహాయం అందుతున్నందుకు ముఖ్యమంత్రి పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లబ్ధిదారులు వివరాలు** : కొర్లాపు శేఖరరావు, నందిగా మండలం, పెంటూరు , 85,946, బొడ్డ తరుణ్ కుమార్,,నందిగాం మండలం, మెండిరాయివలస, 10,9794,బెహర సవరయ్య --- మరణం,నందిగాం మండలం, నౌపగాం, 47,901,పట్ట జగ్గారావు కోటబొమ్మాళి, తిలారు, 65,918,పొన్నాన చిన్నారావు, చీపుర్లపాడు, 43,975,అక్కురాడ త్రినాధరావు, కమలనాథపురం, 20,000,మడపాల రామమూర్తి, మెదుగవలస, 31084, కింతలి అమ్మాయమ్మ, దామోదరపురం 68,000 లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## విద్యార్థులకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రోత్సాహం అభినందనీయం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ ప్రశంసించారు.

10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 580 మార్కులు మరియు అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10,000 నగదు బహుమతితో పాటు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అందించడం ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి మరియు ఉత్సాహాన్ని పెంపొందించే గొప్ప ప్రయత్నం చేసి ఇతర ప్రజా ప్రతినిధులకు ఆదర్శం గా నిలిచారన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత విస్తరించి, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల విజయాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# కొత్త జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులకు 16% హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి

- ఇహెచ్‌ఎస్ సమస్యల పరిష్కారానికి కమిటీ సమావేశం వెంటనే నిర్వహించాలి: ఏపీ జేఏసీ అమరావతి

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ 16 శాతం ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) చెల్లించాలని ఏపీ జేఏసీ అమరావతి డిమాండ్ చేసింది. అలాగే ఉద్యోగుల హెల్త్ కార్డు (ఇహెచ్‌ఎస్) అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు నియమించిన అధికారుల కమిటీ సమావేశాన్ని తక్షణమే నిర్వహించాలని కోరింది.

శనివారం విడుదల చేసిన ప్రకటనలో జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టి.వి. ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు వివరించారు.

2023లో ఏర్పాటు చేసిన 13 జిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 16 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లిస్తున్న నేపథ్యంలో, తాజాగా ఏర్పాటు చేసిన మదనపల్లి (అన్నమయ్య జిల్లా), మార్కాపురం (మార్కాపురం జిల్లా), రంపచోడవరం (పోలవరం జిల్లా) కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కూడా అదే రేటును అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

కొత్త జిల్లా కేంద్రాలుగా ఏర్పడిన వెంటనే గృహ అద్దెలు పెరిగిన నేపథ్యంలో ఉద్యోగులపై భారం పెరిగిందని, 2023 మే 9న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.69 ప్రకారం వెంటనే 16 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం రంపచోడవరం కేంద్రంలో 10 శాతం, మార్కాపురం, మదనపల్లి కేంద్రాల్లో 12 శాతం మాత్రమే హెచ్‌ఆర్‌ఏ చెల్లిస్తున్నారని, వీటిని 2026 జనవరి 1 నుంచి 16 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు.

**ఇహెచ్‌ఎస్ అమలులో సమస్యలు** : ఉద్యోగుల హెల్త్ కార్డు (ఇహెచ్‌ఎస్) అమలులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని జేఏసీ నేతలు తెలిపారు. 2025 అక్టోబర్ 18న ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీల మేరకు సమస్యలను 60 రోజుల్లో పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పురోగతి కనిపించలేదని పేర్కొన్నారు.

ఈ మేరకు 2025 డిసెంబర్ 11న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.880 ప్రకారం ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఒకే ఒక సమావేశం మాత్రమే నిర్వహించిందని, అనంతర సమావేశాలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే కమిటీ సమావేశం నిర్వహించి, సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరారు.ఈ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ నేతలు తెలిపారు. హెచ్‌ఆర్‌ఏ పెంపుదల అంశాన్ని ఆర్థిక శాఖ పరిశీలిస్తుందని, అలాగే ఇహెచ్‌ఎస్ సమస్యలపై త్వరలో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467